# మనిషినై మళ్ళీ మొలకెత్తుతా

## కరోనా పై కవితాయుద్ధం



అద్దంకి శ్రీనివాస్

# మనిషినై మళ్ళీ మొలకెత్తుతా

Manişinai maḷḷī molakettutā

---

**అద్దంకి శ్రీనివాస్**

**Addanki Srinivas**

సెల్: 98488 81838

addanksdr@gmail.com

© Poet

ప్రచురణ:

**అమరావతి పబ్లికేషన్స్**

4-21-81, చైతన్యపురి, సాయిబాబా రోడ్, గుంటూరు - 522 007

సెల్ నెం. 92915 30714

ప్రథమ ముద్రణ:

**సెప్టెంబర్, 2020**

ముఖచిత్రం: **చేపూరి రమేష్**

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

విశాలాంధ్ర బుక్ హౌస్, విజయవాడ

నవచేతన పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్

ప్రతులకు:

**విశాలాంధ్ర బుక్‌హౌస్ బ్రాంచీలు:** తిరుపతి, అనంతపురం, కడప, ఒంగోలు, గుంటూరు విజయవాడ, కాకినాడ, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం

**నవోదయ బుక్‌హౌస్,** కాచీగూడ, హైదరాబాద్

ముద్రణ:

**దీప్తి ప్రింటర్స్,** హైదరాబాద్

వెల: రూ. 100/-

# ఇల్లు కన్నీరు పెడుతోంది

నిన్ను బ్రతికించుకోవాలని...   ఇల్లు కన్నీరు పెడుతోంది!

కాళ్ళకు చక్రాలు కట్టుకొని
కొంపలేవో మునిగిపోతున్నట్లు బయటికి వెళ్ళి
కొన్ని వేల ఇంటి దీపాల్ని తెలియకుండానే ఆర్పేస్తున్న
నీ అమాయకత్వానికి..  ఇల్లు కన్నీరు పెడుతోంది!

బయట కాలు పెట్టవద్దని..
గుమ్మం చేతుల్ని అడ్డుపెట్టి..
గడియలవేళ్ళతో గడ్డం పట్టుకొని బ్రతిమిలాడుతూ..
తోరణాలతో బంధిస్తూ..
కిటికీ గుండెల్ని దబాదబా బాదుకుంటూ..
తలుపులు మూసి వెళ్లొద్దంటూ .. ఇల్లు కన్నీరు పెడుతోంది!

షావుకారు బంగళా, పేదవాడి పూరిగుడిసె..
మేడ, మిద్దె, పెంకుటిల్లు  ఏదైతే నేం?
కొంపలన్నీ మునిగే ఉపద్రవం వచ్చినందుకు
ఇల్లు కన్నీరు పెడుతోంది!

ఇంటి పట్టున ఉండరా నాయనా!
బతికుంటే బలుసాకు తినవచ్చు అని ఎంతచెప్పినా

# ఆ దీపాన్ని కొండెక్కనివ్వకండి

లాక్డౌన్ కోర్టులో
కాళ్ళకీ చెప్పులకీ విడాకులు మంజూరుతో రోడ్డుపక్క
బతుకుచెప్పును కుట్టలేక ఒక తాటాకుగొడుగు తిరగబడింది
సారెపై తడిప్పెట్టిన మట్టిముద్ద
కంచంలోనికి నాలుగు అన్నంముద్దల్ని వానలేనప్పుడు కడుపుకుండ
శవాల తలదగ్గర భళ్ళుమనక ఏం చేస్తుంది?
కొలిమిని రాజేస్తే గానీ ఇంట్లో పొయ్యి వెలగదని తెలిసీ..
లోపలి చిచ్చు ఆర్పేదెలా..
పడుచుదనం సిగ్నల్ ఇస్తే
పరువాల పచ్చజెండా ఊపుకొని
చీకట్లో పడుపువృత్తి పట్టాలపై
ఒడుపుగా సాగిపోయే
ఆకలికూతల గాయాలబండి
సామాజికదూరంవల్ల ప్యాసెంజర్ల లేమితో
నల్లా కింద తెరిచిన నోరవుతుంది
శుక్రవారం కడుపారా ఊరంతా పారిపోయేలా కొట్టే చప్పట్లే
శాపగ్రస్తశరీరాలకి
వారంపాటు శాంతి ..
మరి ఇప్పుడు..
ఊరే అటూ ఇటూ కానిదైతే
చప్పట్లు కొట్టే చేతుల్ని

# దేవుడిలా ఉంటాడు

నేస్తమా! ఈ క్షణం వరకూ నేనిక్కడ నా వాళ్ళతో క్షేమమే ..
నువ్వు ధైర్యంగుంజలపై కారుణ్యాన్ని పరిచి
ఆకాశంపట్టనంత పందిరి వేశావు చూడు.. దానికిందే..
కర్తవ్యం లాగి తంతే లాఠీపట్టి విషప్పురుగుల బుట్టలో పడ్డ నువ్వు-
రెండు మూడు రోజులకైనా
ఇంటిముందు పిల్లగాలై పలకరిస్తావని
గడపముందు పూలకుండీలైన మొహాల్లోంచి
కన్నీటితో జారుతున్న కొన్ని జతల కంటిపూలు
నీ కర్తవ్యం బూట్లకింద నలిగిపోతున్నాయి కనిపించాయా నేస్తం! ..
ఎలా కనిపిస్తాయిలే..

దొడ్డిదారి దొంగలకి తుపాకీవైన నువ్వే
నీ ఇంటిలోకి దొడ్డిగుమ్మంలోంచి దూరే దొంగవైపోయావు నేస్తం!
నీ ఖాకీ దేహంపై నువ్వే డెటాల్ వేన్నీళ్ళు కొట్టుకొని
సెల్ఫ్ ఇంటరాగేట్ చేసుకుంటున్నావిప్పుడు ..
ఎక్కడ నీ నోటి తుంపర పామై కాటేస్తుందోనన్న భయంతో
పలుకేబంగార మంటున్నావే..
ఊరిమీద తిరగడమే నీ డ్యూటీ అయినా
నువ్వున్నది ఊబిలో చిక్కుకున్న ఊరిమీద..
అయినా నువ్వేమీ యాంటీవైరస్వి కాదుగా పులుకడిగిన ముత్యంలా ఉండడానికి?
పద్మవ్యూహంలోనికి అభిమన్యుడిలా చొచ్చుకు వెళ్ళడమే నీకు తెలుసు?

# ఎగరేసిన గెలుపు పతాక

ఎవరీ పండుటాకును లోపలకి రానిచ్చింది?
అవతలకి విసిరేస్తే యముడు అట్నుంచటే తీసుకుపోడూ..
ఈ రోగాలపుట్టకు మళ్ళీ ఏకాంతచికిత్సా..
ఏ చావులదిబ్బపక్కనో వదిలెయ్యక..
ఈ అష్టావక్రులకీ ధృతరాష్ట్రులకీ కృత్రిమశ్వాసలెక్కడివయ్యా...
దండగ కాకపోతే..
ఇవి – ఊరిలోనే పుట్టగొడుగుల్లా చికిత్సాలయాలుగా వెలిసిన వెలివాడల్ని
కుదిపేస్తున్న మాటలు
కనిపించకుండా అవయవాలపై కౌకుదెబ్బలు కొడుతూ
శత్రువు మార్చిన కొత్త వ్యూహానికి
కాపాడవలసిన ప్రాణాల ఎంపికలూ పుటుక్కుమనే దారాలను
గాలికివదిలేయడాలూ  తప్పడం లేదు
స్వయంకృతాపరాధపు నిషిద్ధసీమల్లో
మనిషికోటను మనిషే కూల్చుకుంటున్న యుద్ధం ఇది
తిట్లదండకాలూ నిందాస్తోత్రాలూ
ఆ కోటకి కందకాలు కాలేవిప్పుడు
తుమ్ములూ, ఉమ్ములూ, దగ్గులూ, కరచాలనాలూ
మనిషిని తాకి వచ్చిన పిల్లగాలీ
ప్రాణాంతకాయుధాలై
జాతిని ఊచమట్టం చేసే యుద్ధం
కోటలోకి ముంచుకొచ్చింది
యమదంష్ట్రిక ఒకటి బయటకు వచ్చి
హఠాత్తుగా లోనికి జొరబడితే

# అరుదైన సందర్భాలలో

ఒక తలుపు తెరిస్తే మరో తలుపు తెరుచుకుంటుంది
ఒక తలుపు మూస్తే మరో తలుపు మూసుకుంటుంది
విడివిడిగా ఉంటేనే దీపం వెలుగు
కలిశామో చిలుక ఎగురు
ఒక తుమ్ము తొమ్మిది తుమ్మెదలకి గొడ్డలి
ఇల్లే మాతృగర్భమంత సురక్షితం
ఒకరి ముసుగు మరొకరికి విషప్పురుగు
దగ్గుకు దగ్గరైతే జనాభా తగ్గినట్టే
ముసుగు లేని వ్యక్తి కోవిడ్ కార్యశాల
మనది పిచికారీ కష్టమైతే ఫలసారం కరోనాది
శ్రమదోపిడీ– ఆదుకునే చేతులది
శానిటైజర్– పెంపుడు జంతువు
ధనవంతుడైన రోగి, ఆరోగ్యవంతుడైన పేద–
ఎవరు శ్రీమంతుడు?
లాలాజలమే లావా అయితే దాగుడుమూతలే ఆట!
వెనకడుగే పరాక్రమం – మొహం చాటేయడమే శౌర్యం
గుంపులో ప్రచ్ఛన్నంగా క్యారియర్లు
ముసుగులేనివాడే ముసుగుదొంగ
ప్రతి దగ్గుకూ దాని స్ప్రే దానికి ఉంటుంది
ముద్దు, కరచాలనం, కౌగిలింత –
అజ్ఞానం, అమాయకత్వం, మూర్ఖత్వం

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Manishinai+Malli+Molakettuta](http://kinige.com/book/Manishinai+Malli+Molakettuta)**

* * *